

2లో

### బుధవారం బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు.




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 9 అక్టోబర్ 2025 | 16 పేజీలు






2లో

### అనవసరంగా జైలుకు పంపి.. బాధ్యతలు మరిచి.. బరువులకు తలొగ్గి..

# కటకటాల్లోకి డ్రగ్ కంట్రోల్ అధికారులు

**ఔషద నియంత్రణ శాఖ అధికారుల అవినీతి బాగోతం**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: మానవత్వం మంటగలిసింది, చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు చేయడం కొంతమందికి పరిపాటిగా మారింది.అసలు తప్పును పక్కదారి పట్టించేందుకు చేసిన మరో తప్పు ఇలా ఒకదానికొకటి ఎక్కడో ఒక చోట బయటపడతాయని తెలిసిన, అవినీతి సొమ్ములు కాపాడతాయన్న అధికారుల ధీమా చివరకు కటకటాల పాలు చేసింది. వ్యాపారుల అడుగులకు మడుగులు ఒత్తి అందినకాడికి దండుకున్న అధికారులు ప్రతి ఏటా ఇచ్చే మామూళ్ల కోసం యధావిధిగా వెళ్లి అడ్డంగా బుక్కయ్యారు. అవినీతిని చట్టబద్ధం చేసినట్టు దోచుకున్న జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన అవినీతి అధికారుల బాగోతంపై కథనం.



10 లో

# 42% తెలంగాణ దంగల్..

**ఎవరి వాదనాలు వారివే.. నేటికి తీర్పు 2.15 నిమిషాలకు వాయిదా.. సర్వత్ర ఉత్కంఠ.. టీవీలకు అతుక్కుపోయిన తెలంగాణ జనం.. యదావిధిగా నామినేషన్ల షురూ..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి రాష్ట్రంలో సమగ్ర కులగుణన చేసి, రాజ్యాంగ నిబంధనలకు లోబడి బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించి, గవర్నర్‌కు సమర్పించిన ఈ రోజు వరకు రాజ్‌భవన్ నుండి ఎలాంటి సమాచారం లేకపోవడం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని రాజకీయ పార్టీల నేతలను అలోచనకు గురిచేసింది. ఎట్టకేలకు సెప్టెంబర్ 29న రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించడానికి గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడుతల్లో నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసింది.



2లో

### స్థానిక ఎన్నికలలో

# ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**పటిష్ట మైన ప్రణాళికతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ**

**ఎన్నికల నియమావళిపై పోలీసు అధికారులు అవగాహన ఉండాలి**

**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నేర విచారణ సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని, స్థానిక సంస్థల ఎలక్షన్స్ కు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను సమర్తవతగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎన్నికల నియమా వళి, ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవలసిన చర్యలపై, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చేందుకు తీసుకోవలసి చర్యలు వివరించారు.


### అనవసరంగా జైలుకు పంపి.. బాధ్యతలు మరిచి..

# బరువులకు తలొగ్గి..

**కటకటాల్లోకి డ్రగ్ కంట్రోల్ అధికారులు**

**ఔషద నియంత్రణ శాఖ అధికారుల అవినీతి బాగోతం**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** మానవత్వం మంటగలిసింది, చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు చేయడం కొంతమందికి పరిపాటిగా మారింది.అసలు తప్పును పక్కదారి పట్టించేందుకు చేసిన మరో తప్పు ఇలా ఒకదానికొకటి ఎక్కడో ఒక చోట బయటపడతాయని తెలిసిన,అవినీతి సొమ్ములు కాపాడతాయన్న అధికారుల ధీమా చివరకు కటకటాల పాలు చేసింది.వ్యాపారుల అడుగులకు మడుగులు ఒత్తి అందినకాడికి దండుకున్న అధికారులు ప్రతి ఏటా ఇచ్చే మామూళ్ల కోసం యధావిధిగా వెళ్లి అడ్డంగా బుక్కయ్యారు.అవినీతిని చట్టబద్ధం చేసినట్టు దోచుకున్న జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన అవినీతి అధికారుల బాగోతంపై కథనం వ్యాపారుల చేతిలో కీలుబొమ్మలు: జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ అధికారులు మందుల మాఫియా వ్యాపారుల చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆరోపణలు ఉన్నాయి.నిన్నటి ఏసీబీ దాడుల వెనక గతంలో జరిగిన ఒక ఘటనలో చక్రం తిప్పిన మెడికల్ మాఫియా హస్తం ఉన్నట్లు సమాచారం. సంఘంలో ఉండి వ్యాపారం బాగా చేసి సంపాదిస్తున్న గతంలో ఒక వ్యాపారిని మందుల మాఫియా, ఔషధ నియంత్రణ శాఖ అధికారులతో కుమ్మక్కయి కటకటాలపాలు చేశారనే విమర్శలు లేకపోలేదు.అరెస్టులు, జైళ్లకు అవసరంలేని కేసులో కొంతమంది మందుల మాఫియాగా ఏర్పాడి అధికారులపై ఒత్తిడి తెచ్చి వ్యాపారిని జైలుకు పంపారనేఆరోపణలు వినిపిస్తున్నాయి. మందుల దుకాణాల యాజమానుల మాయలో పడిన అధికారులు యధావిధిగా ఓ వ్యక్తిని వసూల్ కు పంపి అవినీతి కేసులో జైలు




కు వెళ్తామని ఊహించలేకపోయారు. ఏటా లంచం కోటి పైమాటే: మందుల వ్యాపారుల దగ్గర నుండి ప్రతీ ఏటా అధికారులకు అందుతున్న ముడుపులు ఎంతో తెలిస్తే ముక్కున వేలు వేసుకోవాల్సిందే...ఉన్నతాధికారి స్థాయికి ప్రభుత్వం నుంచి సుమారు లక్ష రూపాయల జీతం తీసుకుంటూ,నెలకు రెండు లక్షలు మామూళ్ళు తీసుకుంటూ ఆస్తులు కూడబెట్టుకుంటూ ఉండటం గమనార్హం.అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్ కంట్రోల్ కరీంనగర్ పరిధిలో ఉన్న సుమారు 6000 మెడికల్ దుకాణాలు ఉన్నాయి.ప్రతి ఏటా ఒక్కో దుకాణం నుండి రూ.15000 నుండి 30000 దాకా వసూల్ చేస్తున్నట్టు మెడికల్ షాప్ వ్యాపారులే చెప్తున్నారు.ఈ లెక్కన ఏడాదికి పాతిక లక్షల నుంచి కోటి రూపాయల వరకు అమ్యమ్యాలు అందుతున్నట్లు తెలుస్తుంది. డ్రగ్ కంట్రోల్ అధికారి నోటి వెంట వచ్చిన సంఖ్య మేరకు లంచాలు యిచ్చుకోవాల్సిందేనని బాహాటంగా చిన్న వ్యాపారులే బహిర్గతం చేస్తున్నారు.ఇంతకాలం ఈ విషయం బయటపెట్టకపోవడానికి కొంతమంది వ్యాపారులే కారణమని,వారు అధికారులతో చేతులు కలిపి తమను వ్యాపారం చేసుకొనివ్వామని బెదిరించారని కూడా చెప్తున్నారు.ఏది ఏమైనప్పటికీ శేషాద్రి శయనుడైన, ఏడుకొండల బాలాజీ దయతో అవినీతి అధికారులు చివరకు శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళారనే చెప్పుకోవచ్చు...



# బుధవారం బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. జడ్పీహెచ్ఎస్‌లో "బుధవారం బోధన"లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థితో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠాలు చదవడంలో మెళకువలు నేర్పారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్ధవం తంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు.విద్యార్థులు కష్టతర మైన పాఠం పట్ల బుధవారం బోధనలో దృష్టి పెట్టాలని శ్రద్ధ, అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లోని తరగతి గదులు,వంటగది,విటమిన్ గార్డెన్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

**అంగన్వాడీ కేంద్రం సందర్శన:**

నగునూరు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అంగన్వాడీలో భోజనం చేస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి పిల్లల హాజరు పెంచాలని ఆదేశించారు.

**పల్లె దవాఖాన సందర్శన:**

నగునూర్ "పల్లె దవాఖాన"ను కలెక్టర్ సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవల పట్ల గ్రామస్తులందరికీ అవగాహన కల్పించి, నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాలో జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ లు పాల్గొన్నారు...

### వామన్ రావు దంపతుల

# హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

**మాజీ ఉపసర్పంచ్ ఇనుములను విచారించిన సిబిఐ అధికారులు**

**మంథని ప్రభాతవార్త:** న్యాయవాద దంపతులు వామన్ రావు నాగమణి లను దారుణంగా హత్య చేసిన కేసులు సిబిఐ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా సిబిఐ అధికారులు ఈ కేసును వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నారు. దీనిలో భాగంగా పలువురిని విచారణకు పిలిచి వారి నుండి వివరాలు సేకరిస్తున్నారు. బుధవారం మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ను రామగుండం కమిషనరేట్ లోని సిబిఐ కార్యాలయంలో విచారించారు. దాదాపు మూడు గంటల పాటు ఆయనను సిబిఐ అధికారి వితిన్ గేహల్లత్ తో పాటు సిబిఐ బృందం విచారించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పైన రూ.900 కోట్ల కేసు గురించి దానికి సంబంధించిన కేసు వివరాలు అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ కేసు కు సంబంధించిన వివరాలు, సోషల్ మీడియాలో వామన్ రావు పైన వచ్చిన పోస్టింగ్ వివరాలు, వామన్ రావు తో ఉన్న అనుబంధం మొదలైన వాటిని వివరంగా లోతుగా ఇనుముల నుండి సిబిఐ అధికారులు వివరాలు సేకరించారు. అదేవిధంగా ఇనుములతో పాటు మరొకరిని కూడా సిబిఐ అధికారులు విచారించారు.

### రోడ్లపై చిరు వ్యాపారాలు

# ఎలాంటి వస్తువులు పెట్టరాదు

**రోడ్లు ఆక్రమిస్తే జరిమానాలు తప్పవు : ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:రోడ్లపై చిరు వ్యాపారాలు ఎలాంటి వస్తువులు పెట్టరాదనీ ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలోని స్థానిక కమాన్ చౌరస్తా వద్ద నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై పండ్ల వ్యాపారులు వివిధ రకాల వస్తువులు రోడ్లపై పెట్టడంతో వాహనదారులకు ఇబ్బందిగా ఉంటుందని అంతేకాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ వ్యాపార వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించనట్లయితే భారీ జరిమానాలు విధిస్తామని అనిల్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలు ఉండ కుండా చూడాలని వారితో వాహనాలు పార్కింగ్ ప్లేస్ లో పెట్టి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వీరితో పాటు ఎస్ఐలు రాజు వర్ధన్, సహదేవ్ సింగ్ పాల్గొన్నారు.





### స్థానిక ఎన్నికలలో

# ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**పటిష్ట మైన ప్రణాళికతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ**

**ఎన్నికల నియమావళిపై పోలీసు అధికారులు అవగాహన ఉండాలి**

**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** నేర విచారణ సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని, స్థానిక సంస్థల ఎలక్షన్స్ కు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను సమర్తవతగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవలసిన చర్యలపై, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవలసి చర్యలు వివరించారు.ఎన్నికల నియమావళి, ప్రవర్తన పై ప్రతి పోలీసు అధికారి అవగాహన పెంచుకొని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,జిల్లాలో పోలింగ్ కేంద్రాలు వాటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు,నార్మల్ పోలింగ్ కేంద్రాల లో, ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రని సందర్శించి వాటి స్థితిగతులు భౌగోళిక పరిస్థితుల గురించి తెలపాలని సూచించారు.ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని తెలిపారు.గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి పై అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. అ్ననతరం గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచాలని సూచించారు. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించే ఫ్లాగ్ డే కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్లలో విధిగా నిర్వహించాలని సూచించారు.

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్,దుర్గ ,దసరా, బతుకమ్మ పండగలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ అధికారులను ,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశం లో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, డిఎస్పి లు వెంకటరమణ ,వెంకటరమణ, రఘు చంధర్,రాములు, ఇన్స్పెక్టర్ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్...

- నేడు తొలివిడత ఎంపిటిసీ, జడ్పీటిసీ నోటిఫికేషన్
- ఎన్నికల నిర్వహణపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- బీసీ నాయకుల ఆనందోత్సహాలు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల వేడి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందోనని అందరు ఉత్కంఠగా ఎదురుచూశారు. చివరకు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చుకోవచ్చని హైకోర్టు పెర్కొనడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేసిన తరువాత ఈ అంశం హైకోర్టు, సుప్రీంకోర్టుకు చేరిన సంగతి తెలిసిందే. చివరకు బుదవారం రిజర్వేషన్లపై హైకోర్టులో నరాలు తెగే ఉత్కంఠ నెలకొనగా స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో పాటు నోటిఫికేషన్ ఇచ్చుకోవచ్చని తెలుపడం జరిగింది. దీంతో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 12 జడ్పీటిసీ స్థానాల్లో ఎస్టీలకు ఒకటి, ఎస్సీలకు మూడు, బీసీలకు 5, జనరల్‌కు మూడు స్థానాలను కేటాయించారు. జిల్లాలోని 123 ఎంపిటిసీ స్థానాలకు సంబందించి ఎస్టీలకు 7, ఎస్సీలకు 25, బీసీలకు 56, జనరల్ 35 స్థానాలను రిజర్వ్ చేశారు. జిల్లా చైర్మన్ ఎస్సీలకు కేటాయించారు. ఎంపిపిలకు రుద్రంగి ఎస్టీ జనరల్, ముస్తాబాద్ ఎస్సీ మహిళ, కోనరావుపేట ఎస్సీ జనరల్, వేమలవాడ రూరల్ ఎస్సీ జనరల్, ఇల్లంతకుంట బీసీ మహిళ, బోయినపల్లి బీసీ మహిళ, గంభీరావుపేట బీసీ జనరల్, వేములవాడ అర్బన్ బీసీ జనరల్, ఎల్లారెడ్డిపేట బీసీ జనరల్, వీర్నపల్లి మహిళ జనరల్, చందుర్తి జనరల్, తంగళపల్లి జనరల్‌కు రిజర్వ్ చేశారు. అలాగే 260 గ్రామ పంచాయితీ సర్పంచ్




స్థానాలకు ఎస్టీలకు 30, ఎస్సీలకు 53, బీసీలకు 101, జనరల్ 76 స్థానాలకు కేటాయించారు. గ్రామాలలో ఓటర్లు 3 లక్షల 53 వేల 321 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు లక్ష 70 వేల 772 మంది, మహిళలు లక్ష 82 వేల 559 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల కంటే మహిళలు అదికంగా ఉన్నారు. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ కావడంతో పల్లెల్లో సందడి పెరిగింది. ఆశావహులు పార్టీల టికెట్ల కోసం ఇప్పటికే తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టారు. అన్ని ప్రధాన పార్టీల అగ్ర నేతలు ఎన్నికలపై దృష్టి సారించి అత్యధిక ఎంపిటిసీ, జడ్పీటిసీ స్థానాలను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. అలాగే గ్రామ పంచాయితీల సర్పంచ్ పదవులను తమ మద్దతు దారులను గెలిపించేకునేలా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు స్థబ్దుగా ఉన్న ఎన్నికల సందడి మాత్రం హైకోర్టు తీర్పుతో జోరుగా కనిపిస్తోంది. గ్రామాలలో ఎక్కడ చూసిన ఎన్నికల గురించి చర్చిస్తూ ఎవరెవరు పోటీ చేస్తారు...ఎవరికి పార్టీల టికెట్లు లబిస్తాయనే విషయంపై మాట్లాడుకోవడం కనిపిస్తోంది.

## నిర్ణీత గడువులోపు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాలి

- పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వర రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, నిర్ణీత గడువులోపు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వర రావు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3లక్షల(నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుందని, దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, విద్యా ధ్రువీకరణలు, కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను లేదా వివరాలకు ఎస్‌హెచ్‌ఓ పెద్దపల్లి 8712658817 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దళితుడైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం వీణవంక మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నేత అంబాల మధునయ్య, అధ్యక్షుడు అరుణ్ కుమార్, విహపోస ఒద్దేపల్లి రమేష్, వంతడుపుల సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేస్తే ఊరుకోము

- బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ

ప్రభాతవార్త కొనరావుపేట:



అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీఅన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో ఆలయాన్ని మూసివేయడం సరికాదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. నిజమైన ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి జరపాలన్నారు. ఆలయ అభివృద్ధి పేరుతో ఆలయాన్ని మూసి వేయడం హిందూ భక్తుల భావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఇది అసహనీయమని పేర్కొన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం హిందు దేవాలయాల్లో దర్గాలు ఉండాలని ఎక్కడా లేదని, వెంటనే దర్గాను అక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు. ఆలయంలో దైవ దర్శనం భక్తులకు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులను తరలించి దర్శనం చేయిస్తామని అయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, నాయకులు పురుషోత్తం రావు, బొంగు రవి, జెట్టి విజయ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

రఘునాథపాలెం అక్టోబర్ 8 ప్రభాత వార్త:

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సమక్షంలోరఘునాథపాలెం ఈర్లపూడి గ్రామాలకు చెందిన బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో రఘునాథపాలెం మండలానికి మహర్దశ పట్టనుందని మంత్రి పేర్కొన్నారు .

# నేరాలు-దారుణాలు

## యువకుడి ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ - ప్రభాతవార్త:



చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెగడపల్లి గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగోని అజయ్ కుమార్ బీటెక్ ఫెయిల్ అవ్వడంతో, మద్యానికి, జల్సాలకు అలవాటు పడ్డాడు, అప్పులు అధికం కావడంతో మానసికంగా కృంగిపోయిన అజయ్, గత శనివారం రోజున పొలం వద్ద గడ్డి మందు తాగి, కుటుంబ సభ్యులకు పురుగుల మందు తాగినట్లు చెప్పడంతో,వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు మృతుడి తండ్రి గోపగాని సదయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సదాశివ పల్లిలో సాయిని మహిపాల్(42) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మృతి చెందినట్లు సీఐ సంజీవ్ బుధవారం తెలిపారు. సదాశివ పల్లి కీ చెందిన మహిపాల్ భార్య ఐదు సంవత్సరాల క్రితం వెళ్లిపోవడంతో మద్యానికి బానిసై ఒంటరి జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి ఇంటి ఆవరణలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

## అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధ దంపతులు

ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేస్తున్న నేపథ్యంలో వృద్ధుడు మృతి

గంగాధర,ప్రభాత వార్త:





కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో గజ్జెల శంకరయ్య లక్ష్మి దంపతులిద్దరూ తమ ఇంట్లో మంగళవారం రోజున అపస్మారక స్థితిలో పడి ఉన్నారని సమాచారం మేరకు 108 అంబులెన్స్ సహాయంతో కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లి చికిత్స అందిస్తున్న క్రమంలోనే బుధవారం రోజున శంకరయ్య మధ్యాహ్నం మృతి చెందాడు అని,లక్ష్మి చికిత్స పొందుతూ ఉందిఅని గంగాధర ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ శంకరయ్య మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, శంకరయ్య మృతి పట్ల పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండాపూర్ లో కామ్రేడ్ చింతకింది నర్సయ్య వర్ధంతి వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలం లోని కొండాపురం గ్రామంలో కామ్రేడ్ చింతకింది నరసయ్య 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సయ్య 1989 సంవత్సరంలో సర్పంచ్ గా 16 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అక్టోబర్ 8 ,1989 సంవత్సరంలో పదవిలో ఉండగానే నక్సలైట్ల చేతిలో హత్య చేయబడ్డారు. పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్, కల్వకోట ,భీమారం ,లింగంపేట ,మేడిపల్లి ,కాచారం సిపిఐ గ్రామ కార్య దర్శులు.. చెరుకూరి రాజేశం, గూగ్గు ల్ గంగాధర్, పల్లిరాములు, కొండ రాజయ్య, చిలివేరి గంగా చారి, గంగ నరసయ్య జిల్లా మాజీ సిపిఐ కార్యదర్శి భూమయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, ఎదులా పురం గంగరాజం ,శ్రీనివాస్ ,చిన్నయ్య, నారాయణ మండల కార్య దర్శి మునుగూరి హనుమంతు మరియు కుటుంబ సభ్యులు చింతకింది చంద్రశేఖర్, వడ్డకట్ట గణేష్, ఇట్టే మురళి, శంకర్, శివ పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీసు సిబ్బందికి అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త :**







గడిచిన వినాయక చవితి, నిమ్మజ్జనం బందోబస్తు, దసరా, జమ్మి పూజ బందోబస్తు, బతుకమ్మ బందోబస్తులను కోరుట్ల టౌన్, రూరల్ ఏరియాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ కోరుట్ల పోలీసులు సిబ్బందిని అభినందిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ బి సురేష్ బాబు , కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి కోరుట్ల హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ,గంగాధర్ కానిస్టేబుల్ లను ప్రశంస పత్రాలతో అభినందించారు.. భవిష్యత్తులో జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కూడా విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ కోరారు.

## శ్రీ అయ్యప్ప ఆలయానికి రూ. 25వేల 116 నగదు విరాళం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

సుమారు 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధి పనులకు గానూ కోరుట్ల కు చెందిన కాచర్ల నాగరాజువినోద దంపతుల కుమార్తె హన్విక, ప్రశాంత్ కుమార్ ల వివాహం సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు రూ. 25వేల 116 నగదు సమర్పించారు. ప్రహారీ గోడ నిర్మాణ పనులు 60!! పూర్తి కావస్తున్నవని, ధన రూపేణా, వస్తు రూపేణా సహకరించి, ఆలయ అభివృద్ధి పనులలో భాగస్వాములు కావాలని ప్రత్యేకంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ గురుస్వామి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ను బోధించే అధ్యాపకులకు ఎంఐఎం పార్టీ అండగా నిలుస్తుంది

**కోరుట్ల, ప్రభాతవార్త :**

విద్యా ను బోధించే ఉపాధ్యాయుల కు, అధ్యాపకులకు ఎం.ఐ.ఎం పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని, వారి సేవలు మరవలేనివని అధ్యాపకులచే బోధింపబడిన వారు తమ తమ జీవితాల్లో బోధించిన బోధనల వల్లన ఉన్నత స్థాయికి ఎదిగారని ఎం.ఐ.ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఎ రఫీ అన్నారు. సమాజంలో అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, పండితులకు, మోలి సాబ్ లకు చాలా గౌరవం ఉంటుందని తెలుపుతూ మంగళవారం రోజున ప్రభుత్వ కళాశాల కోరుట్ల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకుల ఆధ్వర్యంలో పూలదండ మరియు శాలువా తో సన్మానిస్తూ వారి యొక్క కృషిని చూసి అభినందనలు తెలడం,



కాలేజ్ అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థు లకు కానీ ఏ కష్టం వచ్చిన వారి కొరకు మేము ఎంఐఎం పార్టీ నాయకులు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోరుట్ల కార్యదర్శి అబ్దుల్ వాజీద్, మొహమ్మద్ నిజాముద్దీన్ సహాయ కార్యదర్శి, మహమ్మద్ చాంద్ పాషా పార్టీ సలహాదారులు, అబ్దుల్ హఫీజ్ ఖురేషి యూత్ ఐకాన్, మహమ్మద్ సల్మాన్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు విలువలు నేర్పించాలి

**మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్**




**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** తల్లిదండ్రులు తమ పిల్లలకు విలువలు నేర్పించాలని మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ అన్నారు. బుధవారం కట్టంగూర్ లోని సాందీపని స్కూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కుటుంబ శ్రేయస్సు, బంధాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మద్యం మత్తులో తల్లిదండ్రులు, బిడ్డలు, కుటుంబాల మధ్య ఉన్న సంబంధాలు మరిచిపోవడంతో పాటు విచక్షణ కోల్పోయి దాడులు చేసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోయి, ఆస్తి తగాదాలు ప్రాణాలు తీసుకునే వరకు వెళ్తున్నాయన్నారు. పిల్లలు చెడు సహవాసాలు, వ్యసనాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకునే స్వభావం తల్లిదండ్రుల్లో ఎవరికి ఉన్నా దానిని వీలైనంత త్వరగా తగ్గించుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో తరుచూ మాట్లాడడంతో పాటు ప్రేమాను రాగాలు, కుటుంబ విలువలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకన్న, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్, సభ్యులు ఆకవరపు బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, రేణుక, పద్మ, శ్రీలేఖ, పావని, మంగ, అక్షాంక్ష, శ్రీలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త,**

ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని సత్తయ్య మాతృమూర్తి కుటుంబాన్ని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నర్సింహా గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పొడిచేటి సైదులు గౌడ్, పోగుల అంజయ్యగౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, అయితగోని సైదులుగౌడ్, మద్దెల శివ గౌడ్, ఎర్ర రవి, మాతంగి సైదులు, అంతటి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కోరుట్ల 15వ వార్డు హాజీపుర కాలనీ వాసులకు సినారె కళా భవన్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ డాక్టర్ వేణుగోపాల్, జనరల్ !! లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ వారిస్ ఉస్మానీ 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ, 2డిఎకో పరీక్షలు చేశారు. గుండె జబ్బులు, రోడ్డు ప్రమాదాలు, కీళ్ల వ్యాధులు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులకు సంబంధం లేకుండా 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, హాజీపుర 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆడెపు మధుకమల, పలువురు నాయకులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆధారిత శిక్షణ కార్యక్రమం

**జిల్లా విద్యాధికారి కె.రాము**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల



లో డిజిటల్ లిటరసి పై శిక్షణ కార్యక్రమం రాయికల్, కథలాపూర్,రష్మీదర్ తేజ బి.యి.డి కళాశాల లో కోరుట్ల,భీమారం,మేడిపల్లి మండలాల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుల డిజిటల్ లిటరసి పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ డిజిటల్ లిటరసి కార్యక్రమంను ప్రతీ ఉన్నత పాఠశాల నందు విధిగా నిర్వహించాలని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోని,ప్రతి విద్యార్థికి ఈ తరగతుల పట్ల అవగాహన కల్పిస్తూ శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన సూచించారు. అనంతరం కోడింగ్, ఆర్టిఫిషల్ ఇంటలి జెన్స్,గణిత విషయా లకు సంబంధించిన కంప్యూటర్ అవగాహనను రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె.రాజేష్, మండల విద్యాధికారి మధు,ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్,సదాశివ్, టెక్నీకల్ ఇంచార్జ్ నాగరాజు,రిసోర్స్ పర్సన్స్ బి.రాజగోపాల్,రాజగోపాల్ రెడ్డి, సంతోష్, శ్రీకాంత్ కె.శ్రీనివాస్,సి.ఆర్.పి లు పి.గంగాధర్, మాన్విత, జ్యోతి, దేవేందర్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ఫుడ్‌సేఫ్టీ అధికారి ఆకస్మిక తనిఖీలు

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి వివిధ రకాల హోటళ్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో






బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పరిశుభ్రతను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఫుడ్‌సేఫ్టీ అధికారి వినీల్‌కుమార్ మాట్లాడుతూ ఆహార పరిశుభ్రతను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హోటళ్ల యజమానులను హెచ్చరించారు. హోటళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, హ్యాండ్ గ్లౌసేస్ వాడాలని సూచించారు.ఈ సందర్భంగా 12ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్‌లను తనిఖీచేసి 13వేలు జరిమానాలు విధించారు.ఈ తనిఖీలో జిల్లా ఆహార పరిరక్షణ అధికారితో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిశేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును అదనపు



కలెక్టర్ బెన్షలోమ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతామోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, జనగాం తహసీల్దార్ హుస్సేన్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## 10న ఉచిత హోమియోవైద్య శిబిరం

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

జనగామలో ఈనెల 10వ తేదీ శుక్రవారం ధర్మకంచలో ఉన్న యూపీహెచ్‌సీలో ఉదయం 10గంటల నుండి ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మమత తెలిపారు.హైదరాబాదులోని రామంతపూర్ ప్రభుత్వ హోమియో కళాశాల వైద్య సిబ్బంది జిల్లాలో ఉచితహోమియో వైద్యశిబిరం నిర్వహించి మోకాళ్లనొప్పులు, నడుమునొప్పి, మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందజేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిజిటల్ లైబ్రరీ ప్రారంభం..

బచ్చన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో డిజిటల్ లైబ్రరీని రాపెల్లి వెంకటేశ్వర్లు నిర్వాహకుని తల్లిదండ్రులు చంద్రమోళి-శంకరమ్మ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడ లేదని, మొదటగా జనగామ జిల్లా బచ్చన్నపేటలో డిజిటల్ లైబ్రరీని (సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంట్రప్రేనర్ )వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, ఈ




బుక్స్, స్టడీ మెటీరియల్, వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండేందుకే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిజిటల్ లైబ్రరీ గ్రామీణ ఇండియా కనెక్టెడ్ స్మార్ట్ టుమారో అనే లక్ష్యంతో ఈ యొక్క కాన్సెప్ట్ తీసుకోవడం జరిగిందని, దీనిని బచ్చన్నపేట మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు, యువకులు ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. యొక్క లైబ్రరీలో సభ్యులుగా చేరి ఒక నెలలో 20 గంటలకు సంబంధించినటువంటి కోర్సును చేసుకోవచ్చునని, నెలరోజులలో 20రోజులు ఈ యొక్క సేవలను పొందుటకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అవకాశం ఉంటుందన్నారు. అతి తక్కువగా నెలవారి రుసుం ఉంటుందని తెలిపారు. అలాగా ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పిల్లలకు యువకులకు అవగాహన శిక్షణలో పాల్గొన్నందుకు వారికి సోర్స్ ఢిల్లీ వారిచే సర్టిఫికెట్ ప్రధానం చేయబడుతుందన్నారు. మండల ప్రజలందరూ డిజిటల్ లైబ్రరీని ఆదరించి మీరు సేవలను పొందాలన్నారు. కార్యక్రమంలో రాపల్లి జ్యోతి, ప్రసాదు, పురాణం శ్రీనివాస్, శివకుమార్,రామకృష్ణ విద్యామందిర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన టీబీఎన్ఆర్‌కెఎస్

రఘునాథపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త :

భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం వెల్డి గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు రాసమల్ల ఎల్లస్వామి తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో



బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న టిబిఎన్ఆర్‌కేస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సమైక్య పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎడ్ల యాకస్వామి, మరి కుక్కల రాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి నరహరి, కొయ్యోడా యాదగిరి, మాజీ అధ్యక్షులు తాడూరి సీతారాములు, సీనియర్ మేస్త్రి మద్దెల స్వామి, శాతర్ల నరసింహులు, యాదగిరి, సత్తయ్య, నీలం ఉప్పలయ్య తదితరులు పరామర్శించారు.

## వరంగల్ 2 డిపోలో కార్మికులకు స్వీట్లు పంచిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను

అక్టోబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల లో ప్రయాణించడం వల్ల అత్యధిక ఆదాయం వచ్చిన సందర్భంగా ఆర్టీసీ ఎండీ గారి ఆదేశం ప్రకారం వరంగల్ 2 డిపోలో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను కార్మికులకు స్వీట్లు పంచారు, మరియు దసరా పండుగ సందర్భంగా అత్యధిక ఫెయిర్ పెయిడ్ ఆదాయం తీసుకొచ్చిన కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బీటెక్ చదివిన జేబిఎం బస్సు టెక్నికల్ సపోర్టర్ ఆశాజ్యోతికి మొదటి స్వీట్ ప్యాకెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, మరియు వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచందర్, అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆఫీస్ సూపరెంటెంట్ సురేష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి, సేఫ్టీ వార్డెన్ ఎస్. బి. రావు, మరియు సూపర్వైజర్లు, ఏడీసీలు జేబిఎం బస్సు సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి గుడిసె దగ్ధం..

### ఇంటి సామగ్రి కాలి బూడి

ములకలపల్లి అక్టోబర్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముకమామిడి గ్రామంలో నివాసం ఉంటున్న ములకేశ్వరరావు కుటుంబంపై ప్రకృతి విపత్తు తీవ్ర ప్రభావం చూపింది. బుధవారం సాయంత్రం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ అకాల వర్షంలో, ముకమామిడి గ్రామంలోని ములకేశ్వరరావు నివాసం ఉంటున్న గుడిసెపై పిడుగు పడటంతో అది క్షణాల్లోనే దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గుడిసెలోని ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదైంది. ములకేశ్వరరావు పని నిమిత్తం బయటకు వెళ్లి ఉండటం, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, జీవనాధారం కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.దీనిపై ములకేశ్వరరావు కుటుంబం స్పందిస్తూ, తమకు జరిగిన నష్టాన్ని పరిగణించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వేడుకుంటోంది.

## నేటి నామినేషన్ల స్వీకరణ కు సర్వం సిద్ధం

**18 ఎంపీటీసీలు, 7 క్లస్టర్లుగా ఏర్పాటు**

నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



మండల ప్రాదేశిక నియోజకవర్గం, మరియు జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల కార్యక్రమంకు సిద్ధం చేసినట్లు చెప్పారు. 18 ఎంపీటీసీ లకు గాను, 6 క్లస్టర్లు...జడ్పీటీసీ మరో ప్రత్యేక క్లస్టర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేలకొండపల్లి క్లస్టర్1 లో నేలకొండపల్లిఎంపీటీసీ 1,2,3 స్థానాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు.

## పారామెడికల్ డిప్లమో కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు 2025-26 విద్యాసంవత్సరానికి గాను రెండు సంవత్సరముల పారామెడికల్ డిప్లమా కోర్స్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్ (డి.ఎం.ఐ.టి.), డిప్లమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్స్ (డి.ఓ.ఏ.) కోర్సులకు ఇంటర్‌లో బైపిసి, ఎంపీసీ చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నా మన్నారు. ఒకవేళ బైపిసి, ఎంపీసీ విద్యార్థులు లేనియెడల ఇంటర్ విద్యగల ఇతర సమాన అర్హతగల కోర్సుచేసిన వారినుండి కూడా దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారు పారామెడికల్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ద్వారా కోరారు.

# ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా,అందుబాటులో ఉంటూ, సేవ చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ.6,60,000/ల విలువగల ఐదు ఎల్ఓసి చెక్కులను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లా డుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో భాగంగామెట్ పల్లి పట్టణానికి చెందిన మసిరా ఫిర్దోజ్ కు రూ.2,00,000/,మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన బొంత ప్రకాష్ కు రూ. ..2,00,000/,మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన కొమ్ముల రాజారెడ్డి కి రూ.1,10,000/,గడ్డం



ఆశన్న కి రూ.75,000/,సురుకంటి రాజు కి రూ.75,000/ల విలువ గల ఎల్ఓసి చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సన్మానం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అత్యంత కీలకమైన ముఖ్యమంత్రి ఆధీనంలో ఉండే జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఆర్మూర్ శివకుమార్ కు ఉద్యోగం వచ్చినందున ఆయనకు బోయవాడలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో ఆర్మూర్ పోచయ్య, ఆర్మూర్ రాజేష్, తోపారపు నాగయ్య,రాజేందర్,సురేష్, ఆర్మూర్ రంజిత్,గంగాధర్,నరేష్, నితీష్,గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్న పల్లి గ్రామంలో మేడిద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుని కుటుంబానికి బుధవారం స్థానిక మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి బాధిత కుటుంబానికి సంతాపం తెలిపి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానికులు పాల్గొన్నారు

## వైద్య పరీక్షలలో 50 శాతం డిస్కౌంట్

గోదావరిఖని, ప్రభాతవార్త:

.వైద్య పరీక్షలలో 50శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు గోదావరిఖని థైరోకేర్ బ్రాంచ్ ఇంచార్జ్ మిట్ట తిరుపతి తెలిపారు. బుధవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.ఆరోగ్యం ప్రొఫైల్ (వన్) రూ.2099 .. ఉండగా రూ. 1050 కి అందిస్తున్నామని...ప్రొఫైల్( టు) రూ. 3099 ఉండగా రూ. 1550 ..ప్రొఫైల్ (3) రూ.4299 ఉండగా రూ.2199 కే అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


మెట్‌పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో ఈనెల10న శుక్రవారం సాయి శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో జరిగే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రికి చైర్మన్ డాక్టర్ బిజ్జారపు శ్రీనివాస్,మేనేజ్మెంట్ ఆవుట్ల లక్ష్మణ్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సాయి శ్రీనివాస హాస్పిటల్ 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,హైదరాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులు,సాయి శ్రీనివాస ఆసుపత్రి వైద్యులు వివిధ రకాల వైద్య సేవలు అందిస్తారని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను, ప్రజలకు బాకీపడ్డ డబ్బులు

### -మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

రుద్రంగి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ గడిచిన రెండు సంవత్సరాల కాలంలో వివిధ పథకాలు, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రజలకు బాకీపడ్డబ్బుల వివరాలను కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ ద్వారా ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం రుద్రంగి మండలం వీరునితండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేస్తూ కాంగ్రెస్‌పార్టీ మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చిన కాంగ్రెస్‌నాయకులకు కాంగ్రెస్ బాకీ కార్డు చూయించి బాకి పడ్డ డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తామని నీలదీయాలన్నారు. ఉమ్మడి మానాల నాయకులు, కార్యకర్తలుఇంటింటికి తిరుగతూ బాకీ కార్డులను ప్రజలకు వివరిస్తూ విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించివారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మానాల పీఏసీఎస్‌చెర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మాజీ సర్పంచ్ మంగిలాల్, గుగులోత్ మేన, నాయకులు నరహరి నాయక్, భూమా నాయక్,నరేష్ నాయక్, నాయిని రాజేశంలతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు తావుండదు

### -మెట్‌పల్లి ఎస్.ఐ 2 రాజునాయక్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రైవేటు వాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు తావుండదని మెట్ పల్లి ఎస్.ఐ2 రాజు నాయక్ అన్నారు.పట్టణంలోని బస్ డిపో చౌరస్తాలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆటో డ్రైవర్లు సెల్ మద్యం త్రాగి,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని,ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్క డ్రైవర్ ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా నూతన అధ్యక్షులు గుగులావత్ శివలాల్ నాయక్, సెక్రెటరీ రంగు సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటరమణలు ఎస్సై రాజు నాయక్ ను శాలువతో సన్మానం చేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేందర్,లక్ష్మణ్,రాంరెడ్డి, ఐలయ్య, కనకయ్య, తదితరులు ఉన్నారు.

## సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ముందంజ

### - క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కోదండరాం సింహరాజు ఆదేశాల మేరకు వ్యక్తిగత సేవ దినోత్సవం లో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పేదలకు అన్నదానం, చీరలు, పుస్తకాలు పెన్నులు, గొడుగులు, మాస్కులు, మందులు అందజేశారు. అనంతరం రక్తదానం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి, ట్రెజరర్ వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, పోహార్ తుకారాం, మద్రి భాస్కర్, జోగ జగదీశ్వర్, మల్లేష్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(202526) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. . రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన ధాన్యానికి టోకెన్లు జారీ చేసి, రైతుల నుంచి సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలో రైతుల భూమి సర్వే నంబర్, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు వివరాలను నమోదు చేయాలన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యం తరలింపు, దించుకోవడంలో ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభంరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, ఐకేపీ ఆధ్వర్యంలో 144, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి




వివరాలు ఉండాలని తెలిపారు. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లో ఎండగడతాం



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజల్లో ఎండగడతామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.బుధవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు ను వినోద్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని అనుమతి తీసుకుని ప్రతి ఆడబిడ్డకు, వారి కుటుంబ సభ్యులకు వివరించి కాంగ్రెస్ మోసాలను ఎత్తి చూపుతామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల్లో వెళ్లి ఓటు అడిగే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేకుండా పోతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరస్కరించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వినోద్ కుమార్ తెలిపారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని, జేఏసీ చైర్మన్ గా ఉన్న కోదండరాం ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీల లెక్కలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఇప్పుడు వస్తే ఆ ఉద్యోగాలు లెక్కలు కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని వినోద్ కుమార్ అన్నారు . ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు , మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, ప్రవీణ్, మాజీ లైబ్రరీ చైర్మన్ శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి , మాజీ జడ్పీ చైర్మన్ అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి, మనోహర్ రెడ్డి, శ్రీనివాసరావు, నారాయణరావు లక్ష్మీనారాయణ , వివిధ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: సాంఘిక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాదిగ మాట్లాడుతూ సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేసే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని, దళిత మంత్రి గా మిమ్ముల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో దళిత జాతీ ఆత్మగౌరవ పథకాగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు తూర్పింటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర అర్జున్, ఎర్ర విగ్నేష్ , బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.






## కన్నుల పండువగా వెంకన్న రథోత్సవం

### రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



గంభీరావుపేట, ప్రభాతవార్త: గోవిందా.. గోవింద గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం బుధవారము కన్నుల పండు వగా జరిగింది. హరిహర దేవాలయంలో తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవం పై పురవీధుల గుండా ఊరేగించారు. రథోత్సవం పురస్కరించుకుని దారి పొడవునా డప్పు చప్పుళ్ళు కోలాటాలు, వేషధారణలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు, కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. పరిసర ప్రాంతాలకు చెందిన పెద్ద ఎత్తున ప్రజలు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా గ్రామంలో జాతర సందడి నెలకొంది.

## విద్యార్థుల హాజరు కోసం ఉపాధ్యాయుల ఆరాటం



ఇల్లంతకుంట,ప్రభాతవా: కళాశాలకు రాని విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు బుధవారం చైతన్య కార్యక్రమం చేపట్టారు.ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం నేతృత్వంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ప్రత్యేక చైతన్య కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల హాజరును పెంచే దిశగా అవగాహన కార్యక్రమం చేపట్టి,పరిసర గ్రామాల్లో విద్యార్థుల ఇంటింటి బాట నిర్వహించారు.తొమ్మిది గ్రామాలను సందర్శించి, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి పిల్లలను కళాశాలకు పంపించాలని కోరారు.

## అధిక స్థానాల్లో మాదిగలు గెలుపొందాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త: మండల కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం అలయ్ బలయ్ కార్యక్రమం జరిగింది.రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లోజరిగిన కార్యక్రమంలో మాదిగ కులస్తులందరూ ఏక గ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎం ఆర్ పి ఎస్ కో కన్వీనర్ రాకేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోఎక్కడైతే రిజర్వేషన్ కేటాయించారో ఆ స్థానం నుంచి మాదిగ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా రాజ్యాంగం ఇచ్చినటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు సీనియర్ నాయకులు,అన్ని గ్రామాల మాదిగ కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి

ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పీటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని తెలిపారు.అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం నవంబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, నవంబర్ 14 నాడు అపీళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మొదటి విడత జిల్లాలో ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పూర్తయిందని, నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు. జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఒ మదన్మోహన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి స్వస్థ వెల్ నెస్ సేవల అభినందనీయం

అవసరం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సాయి స్వస్థ వెల్ నెస్ సేవల అభినందనీయం మని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుసాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ పాల్గొని కార్యక్రమన్ని ప్రారంభించారు. గుండె సంబంధించి సమస్యలను 2డి కో ద్వారా పరీక్షించి చికిత్స అవసరం ఉన్న వారిని సిద్దిపేట లోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స అందించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని పేద ప్రజలు



ఆపరేషన్లు చేయించుకునేంత స్తోమత ఉండదని అన్నారు. ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్ నెస్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్య సాయి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంకు సమీపంలోని కొండపాకలోని వారి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు,ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకుగాను ఆ సంస్థ నిర్వాహకులను, స్థానిక సాయి స్వాతంత్ర వెల్ నెస్ సెంటర్ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో పాటుగా కొండపాక ఆసు పత్రి నిర్వహణ ప్రతినిధి శర్మ, ఐ ఎం ఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్య దర్శులు డా. హేమంత్, డా. శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, పాలెపు భూమేశ్వర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ బి ఎస్ లత

పెగడపల్లి, ప్రభాతవార్త:

భూభారతిలో భాగంగా రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. పెగడపల్లి తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది, జిపివో లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి రైతుల సమస్యలు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఆనంద్ కుమార్, నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, జమున, జి పి ఓ లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఈవీఎం గోదాము తనిఖీ

భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను

పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం దరూర్ క్యాంప్‌లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. ప్రతి నెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఫ్రీ మెడికల్ సీటు సాధించిన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి

అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన సొల్లు ముత్తయ్య కొడుకు సొల్లు సురేందర్ జగిత్యాల మైనార్టీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఫ్రీ మెడికల్ సీటు సాధించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా సురేందర్ ను,కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బందిని అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ మహేందర్ అధ్యాపకులు శ్రవణ్ ,నవీన్ కుమార్, జ్యోతి, నిజాముద్దీన్,సరిత ,తిరుపతి, కళ్యాణి, అంజయ్య ,విజయ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## రూ.4లక్షల చెక్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త: ఎన్టీపీసీ రామగుండంలో కాం ట్రాక్టు కార్మికుడు నరిశెట్టి శ్రీకాంత్ మృతి చెందగా, అతని కుటుం బానికి నష్టపరిహారం ఒప్పం దంలో భాగంగా గతంలో రూ. 3.50 లక్షలను అతని కుటుం బానికి చెల్లించారు. మిగతా డబ్బులు రూ.4 లక్ష లచెక్కును కాంట్రాక్టు వెల్ఫేర్, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టిటిఎస్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ ఆఫీసులో బుధవారం మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాంసాని శంకర్, ఎ.రమేష్, చిలుక శంకర్, జమీల్, ఈ.భూమయ్య, ఆర్.రాజమల్లయ్య, కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ నుండి గణేష్ పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థిని రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

<u>కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:</u>

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవకాశాలు కల్పించాలని, వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చని అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించడమే కాకుండా వారిని వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి టైక్వాండో పోటీలలో పాఠశాల కు చెందినటువంటి బి.సహస్ర(8 తరగతి,అండర్ 17) విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నదని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని విద్యార్థినికి అందజేసి రాష్ట్రస్థాయిలోనూ విశేషంగా రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

<u>శంకరపట్నం, ప్రభాత వార్త:</u>

శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టర్ లను ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి అందులో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలని సూచించారు. అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు, షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుతున్నారా అని అడిగి తెలుసుకుని అందరూ వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సి న అత్యవసర మందుల పరిశీలించారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్మల్ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలని వైద్యాధికారి కి సూచించారు. రికార్డులను పరిశీలించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ వైద్యశాలలో డిస్పెన్సరీ, ల్యాబ్, రక్త పరీక్ష కేంద్రం, టాయిలెట్ లాంటి ప్రదేశాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి వైద్యాధికారికి తగుచూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణి, శ్రవణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు



## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

### 105 వాహనాలు స్వాధీనం..

<u>కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:</u>

కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్, వినాయక నగర్ లో బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగాయి. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 77 బైకులు, 27 ఆటోలు, ఒక ట్రక్ ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , సంజీవ్ , సదన్ కుమార్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





కరీంనగర్ వార్త



## కేశవపట్నం ప్రజలకు మరింత సౌకర్యం

### టీజీ ఆర్టీసీ కార్గో సేవలు తక్కువ రేట్లకు

### వేగవంతమైన టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు

<u>శంకరపట్నం, ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలోని బస్టాండ్ లోని టిఎస్ ఆర్టిసి కార్గో సెంటర్ ను



బుధవారం రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, కేశవపట్నం పరిసర ప్రాంత ప్రజలకు వేగవంతమైన కార్గో రవాణా సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ సేవలు తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కార్గో ద్వారా మీ యొక్క వస్తువులను పంపించవచ్చని తెలిపారు. తక్కువ రేట్లతో వస్తువులను వేగంగా, భద్రంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అన్వేష్, హుజురాబాద్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మోళి, ఏజెంట్ తాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ... డ్రంక్ అండ్ డ్రైవ్ డ్యూటీ లో మహిళా పోలీసులు

<u>జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:</u>

కరీంనగర్ సిపి గౌస్ ఆలాం ఆదేశాల మేరకు, సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ – నారీ శక్తి కార్యక్రమం (ఇనిషియేటివ్)లో భాగంగా బుధవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులు విస్తృత స్థాయిలో ఎన్‌ఫోర్స్ మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ విధులలో భాగంగా బ్లూ కోల్ట్ విధులు నిర్వహించడం, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కనపర్తి నుండి వీణవంక రహదారికి ప్రారంభమైన మరమ్మతులు...

### -- మానవత్వం చాటుకున్న ప్రణవ్

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలంలోని కనపర్తి నుండి వీణవంక మండల కేంద్రానికి వెళ్ళే థార్ రోడ్ మూడు సంవత్సరాల భారీ వర్షాల కారణంగా తెగి పోవడంతో అటు వైపు వెళ్ళే గ్రామస్థులు, స్కూల్ బస్ ద్వారా వెళ్ళే విద్యార్థులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి కనపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నేత సమ్మిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మిడి రాకేశ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి లకు తెలియజేయగా వారు ప్రణవ్ దృష్టికి తీసుకెల్లాగా వెంటనే స్పందించి దానికి కావలసిన సుమారు లక్షా 50 వేల విలువ గల పైపులను అందివ్వడనే కాకుండా కాంట్రాక్టర్ తో మాట్లాడి పూర్తి మరమ్మతులు చేయించి చేయాలని కోరారు. దీంతో నిధులు మంజూరు చేయించి ప్రణవ్ మానవత్వాన్ని చాటుకోవడంతో గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# 42% తెలంగాణ " దంగల్ "..

### ఎవరి వాదనాలు వారివే..

### నేటికి తీర్పు 2.15 నిమిషాలకు వాయిదా..

### సర్వత్ర ఉత్కంఠ..

### టివీలకు అతుక్కుపోయిన తెలంగాణ జనం..

### యదావిధిగా నామినేషన్ల షురూ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి రాష్ట్రంలో సమగ్ర కులగుణన చేసి, రాజ్యాంగ నిబంధనలకు లోబడి బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించి, గవర్నర్‌కు సమర్పించిన ఈ రోజు వరకు రాజ్‌భవన్ నుండి ఎలాంటి సమాచారం లేకపోవడం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని రాజకీయ పార్టీల నేతలను అలోచనకు గురిచేసింది. ఎట్టకేలకు సెప్టెంబర్ 29న రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించడానికి గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడుతల్లో నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసింది. దీనితో రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలు షెడ్యూల్ విడుదల అవడంతో బతుకమ్మ, దసరా పండుగలను అంబరాన్నంటే సంబరాలతో జరుపుకున్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రాష్ట్ర హైకోర్టులో 26 పిటిషన్లు దాఖలు అయ్యాయి. మరికొందరు ఒక అడుగు ముందుకు వేసి, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్లపై పిటిషన్ వేయడంతో మూడు రోజుల క్రితం రాష్ట్ర హైకోర్టులో విచారణలో ఉండగా ఇక్కడ పిటిషన్ వేయడాన్ని తప్పుపడుతూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను రద్దుచేసింది. నాటి నుండి సర్వత్ర తెలంగాణ రాష్ట్రంలో 8వ తేది బుధవారం కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లు అనుకున్న విధంగా ప్రజలకు, ప్రభుత్వానికి అనుగుణంగానే తీర్పు వస్తుందని భావించిన రాష్ట్ర ప్రజలు మధ్యాహ్నం 12.30 గంటలకు హైకోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. 1-2 సార్లు వాయిదా పడ్డాయి. అయినప్పటికి ప్రజలు గ్రామాల్లో మధ్యాహ్నం 12గంటల నుండే టివిల ముందు అతుక్కుపోయి, హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనన్న ఆశతో 42% శాతం తెలంగాణ దంగల్ వాదనలు, ప్రత్యర్థుల ప్రతివానలు క్షణ.. క్షణం.. టీవిలలో ప్రత్యేక్ష ప్రసారాలను తిలకిస్తూ ఉత్కంఠ బరితంగా టివీల ముందు ఉండిపోయారు. మధ్యాహ్నం 2.00 గంటలకు భోజన విరామం తర్వాత రెండున్నర గంటలకు వాదనలు తిరిగి వాదనలను ప్రారంభమవుతాయని టీవిలలో చూసి, మధ్యాహ్నం భోజనాలను లెక్కచేయకుండా టీవిలలో ప్రజలు ఎదురుచూడసాగారు. రాష్ట్ర హైకోర్టులో పిటిషనర్ తరుపున అడ్వకేట్ వివేక్‌రెడ్డి రాజ్యాంగంలోని 243(డి)(6) ప్రకారంగా రిజర్వేషన్లపై వాదనలు, ప్రతివాదనలు చేసారు. న్యాయస్థానంలో పిటిషనర్ తరుపున న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వాదించడానికి నియమించుకుంది. వాదనలకు ప్రతివాదనలుగా సింఘ్వీ ప్రభుత్వం తరుపున బిసి జనాభాను దృష్టిలో పెట్టుకుని, కులగణనను దృష్టిలో పెట్టుకుని సుదీర్ఘంగా వాదించారు. అయినప్పటికి ప్రభుత్వం నాలుగు గంటల పాటు జరిగిన వాదనలు, ప్రతివాదనల ఆధారంగా రిజర్వేషన్లపై ఒక కొలిక్కి వస్తుంది అనుకున్న తరుణంలో సుప్రీంకోర్టు గతంలో రాజ్యాంగ పరిధిలో 50శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయరాదని ఇచ్చిన పలు తీర్పులను హైకోర్టు న్యాయమూర్తి ముందుంచడంతో దీనికి తోడు మరికొన్ని పిటిషన్లు పెండింగ్‌లో ఉండడంతో మరిన్ని వాదనలు వినేందుకు హైకోర్టు న్యాయమూర్తి గురువారం మధ్యాహ్నం 2.15 నిమిషాలకు వాయిదా వేయడంతో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 13 శాసనసభ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలలో ప్రజలు తీవ్ర నిరాశకు గురైయ్యారు. దీనితో ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమీషన్ తొమ్మిదోవ తేది గురువారం ఎన్నికల నోటిఫికేషన్ యాథవిధిగా ఇచ్చుకోవచ్చని హైకోర్టు తెలిపింది. దీనితో వెనువెంటనే రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావల్సి ఉంది. రిజర్వేషన్లపై కోర్టు తీర్పు గురువారానికి వాయిదా వేయడంతో నామినేషన్ల ప్రక్రియ యధావిధిగా కొనసాగుతుందని తెలంగాణ దంగల్‌లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లతోనే ముందుకు సాగుతామనే ప్రగాఢ విశ్వాసంతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. ఇప్పటికే బుధవారం రాత్రి వరకు న్యాయనిపుణుల సూచనలు, సలహాలు రాష్ట్ర మంత్రివర్గం పలు కోణాలలో స్వీకరించింది. షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నోటిఫికేషన్ విడుదల కానుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా 2963 ఎంపిటిసి స్థానాలకు, 292 జెడ్పిటిసి స్థానాలకు నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈ ప్రక్రియపై ఎన్నికల కమీషన్ బుధవారం సాయంత్రం ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. శాంతి భద్రతలపై ఈసి పలు సూచనలు చేసింది. దీనితో స్థానిక ఎన్నికలకు పూర్తి స్థాయిలో లైన్ క్లియర్ అయి, తెలంగాణ స్థానిక సంస్థల దంగల్‌లో బిసిలకు సమన్యాయం జరుగనుంది.





## సమాచారం పొందడం పౌరుడి హక్కు

### -- తహశీల్దార్ కనకయ్య

*జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

అవసరమైన సమాచారాన్ని పొందడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ కాంపెయిన్ తెలంగాణ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజుల లోపు తప్పనిసరిగా అందించాలని అన్నారు. ప్రభుత్వం నుండి రక్షణ సమాచారం తప్ప మిగతా సమాచారం పొందవచ్చని అన్నారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి మాట్లాడుతూ పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు బాధ్యులవుతారని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ప్రశ్నలు వేయడం అలవర్చుకోవాలని, సమాచార చట్టం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆర్టీఐ చట్టం ఎందరో ఉద్యమాల ఫలితంగా వచ్చిందని, దీనిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, మేకల నవీన్ కుమార్, స్వప్న, యాల ముత్యం రెడ్డి, అనిల్ కుమార్, మూగల రాజిరెడ్డి, ఆర్ఐ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎస్.డబ్ల్యూ.ఓ కు తల్లిదండ్రుల వినతి పత్రం

*జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రభుత్వం తమకు బకాయి డబ్బులు ఇవ్వకపోవడంతో పిల్లల కోసం ఖర్చు చేసే స్థితిలో తాము లేవని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాల అంటున్నాయని, వెంటనే వారికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ఎస్.డబ్ల్యూ.ఓ కార్యాలయంలో తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా పిల్లలను జమ్మికుంట మాస్టర్స్, ఎస్.వి హైస్కూల్, విద్యుదయ హైస్కూల్, న్యూ మిలీనియం హైస్కూల్, హుజురాబాద్ లోని మాంటిస్సోరి, టెట్రా హైస్కూల్స్ లలో బెస్ట్ అవైలబుల్ విద్యార్థులుగా చేర్పించామని, కానీ వారికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పాఠశాలకు అనుమతించడం లేదని అన్నారు. పిల్లలకు బుక్స్ ఇవ్వడం, భోజనం పెట్టడం భారంగా మారిందని, ప్రభుత్వం నుండి నిధులు రాకపోతే తాము ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని పాఠశాల యాజమాన్యాలు అంటున్నాయని అన్నారు. మా పిల్లలని దసరా సెలవులు తర్వాత తీసుకోవడం లేదని, పిల్లలను కనీసం స్కూలు ఆవరణలో కూడా రానివ్వడం లేదని అన్నారు. బెస్ట్ అవైలబుల్ విద్యార్థులకు సంబంధించిన బిల్స్ ని పెండింగ్ లో పెట్టకుండా తొందరగా రిలీజ్ చేసి మా షెడ్యూల్డ్ కులాల పిల్లల విద్య భవిష్యత్తును నిలబెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నిధుల మంజూరు విషయంలో అధికారులు తొందరగా స్పందించి చర్యలు చేపట్టకుంటే విద్యార్థులతో సహా ధర్నాలు, రాస్తారోకాలు చేయాల్సి ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

## ఘనంగా ముగిసిన పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

### -- కోలాహలంగా పోచమ్మ బోనాలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ దేవాలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు భక్తులు, ప్రజల ప్రత్యేక ప్రార్థనల మధ్య బుధవారం ఘనంగా ముగిసాయి. సోమవారం





నుండి ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు మొదటి రోజు హోమం రెండవ రోజు చండీయాగం, కుంకుమ పూజలు వేద పండితులు నిర్వహించారు. చివరి రోజైన బుధవారం గ్రామంలో పండగ వాతావరణం నెలకొనగా పోచమ్మ బోనాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మహిళలు పోచమ్మ బోనాలను పురస్కరించుకొని తమ ఇండ్లను చక్కగా అలంకరించుకొని తలపై బోనాలను పెట్టుకొని డప్పు చప్పుళ్ళతో బోనాలను నిర్వహించి పోచమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాలను దేవాలయ కమిటి ఆధ్వర్యంలో పందిర్లు వేసి చక్కగా అలంకరింపజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి మాట్లాడుతూ... ప్రజల సహకారంతో పోచమ్మ దేవత వార్షికోత్సవ వేడుకలను భక్తి భావంతో సాంప్రదాయబద్దంగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ పోచమ్మ దేవతకు కోరిన కోరికలు తీర్చే దేవతగా పేరుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు డింగరి భాస్కర్, మణికంఠ, పృధ్వీరాజ్, కృష్ణమాచార్యులు, మాజీ సర్పంచ్ పరంధాములు, చందుపట్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మను బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి లక్ష్మణ్ కుమార్ ను పొన్నం ప్రభాకర్ దూషించడం దారుణమైన విషయమని, వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం, తునికి వసంత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం క్షమాపణను స్వాగతిస్తున్నాం

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ క్షమాపణ చెప్పడాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైన రాజేష్, కాంపల్లి సతీష్ స్వాగతిస్తున్నామన్నారు. బుధవారం గోదావరిఖనిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఇది దళిత అణగారిన వర్గాల బహుజనుల ఐక్యతగా భావిస్తున్నామని తెలిపారు. సహచర మంత్రి పట్ల మాట్లాడేటప్పుడు గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉండి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడడం సరైన కాదన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్, గద్దల శశిభూషణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, రామగుండం మున్సిపల్ కో కన్వీనర్ పంజా అశోక్, నాయకులు పెరిక రవి, స్వామిల్, అంబాల రాజకుమార్, కొంకటి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికులకు అందని లాభాల వాటా

టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన లాభాల వాటా రూ.5500 నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు అందలేదని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 సిఎస్‌పి రైల్వే సైడిరగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి బుధవారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం అత్యంత చులకనగా చూస్తున్న పరిస్థితి ఉందని, 800 కోట్లకు పైగా లాభాల వాటాను పర్మినెంట్ కార్మికులకు గత నెల 30వ తేదీన చెల్లించి, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 15 కోట్లకు పైగా ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు. దసరా సందర్భంగా వస్తాయనకున్న లాభాల వాటా నేటికీ అందకపోవడం సింగరేణి యాజమాన్యం, డివిజన్ స్థాయి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నదని, కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను అవమానపరుస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన రూ.5500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని నిరుద్యోగ యువకులు ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జీఎం బి.వెంకటయ్య తెలిపారు. 10వ తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 3 ఏళ్ల అనుభవం ఉన్న నిరుద్యోగ యువకులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో ఆర్జీ 1 ఏరియాలోని టిటిసిలో 12 రోజుల పాటు థియరీ అండ్ ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10 నుంచి 31లోపు ఆర్జీ 2 ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులను అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ నవంబర్ 2వ, 3వ వారంలో నిర్వహిస్తారని తెలిపారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెక్కుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

నీట్‌లో ర్యాంకులు సాధించిన సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో విధులు నిర్వహించే ఉద్యోగుల పిల్లలు శ్రీహర్షిత (2590), వైష్ణవి (3570), చందన్‌కుమార్ (3619)లకు ఒక్కొక్కరికి రూ.16వేల చొప్పున ఫీజు రియంబర్స్‌మెంట్ మెరిట్ స్కాలర్ షిప్స్ మంజూరు అయ్యాయి. నీట్‌లో ర్యాంక్‌లు సాధించి పలు కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు జీఎం డి.లలిత్ కుమార్ తన ఛాంబర్‌లో బుధవారం చెక్కులను అందజేశారు. వీరికి ఫీజు రీయింబర్స్ క్రింద ప్రతి సంవత్సరం చదువు పూర్తి అయ్యేంత వరకు రూ.16 వేల చెక్‌లను అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రతినిధి రాజు, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఎజిఎం ఐఇ అంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివైపిఎం వేణు, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు తదితరులున్నారు.



## రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు రూ.3లక్షల (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుందని, దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, విద్యా ధ్రువీకరణలు, కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను లేదా వివరాలకు డిపిఈవో 8712658814, ఎస్‌హెచ్‌ఓ పెద్దపల్లి 8712658817, ఎస్‌హెచ్‌ఓ రామగుండం 8712658818, ఎస్‌హెచ్‌ఓ సుల్తానాబాద్ 8712658819, ఎస్‌హెచ్‌ఓ మంథని 8712658820 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.

## కొమరం భీమ్ వర్ధంతికి తరలిరావాలి

కొత్తగూడ, అక్టోబర్ 8, ప్రభాత వార్త

ఆదివాసి హక్కుల కోసం ఆదివాసి ప్రజల అస్తిత్వం కోసం జల్ జంగిల్ జమిన్ మావ నాటే మావ రాజ్ నినాదంతో ఆదివాసీల 12 గూడెంలను ఏకం చేసి నిజాం సైన్యంతో పోరాడి అమరుడైన ఆదివాసీల ఆశాజ్యోతి గోండ్ వీరుడు కొమురం భీం 85 వ వర్ధంతిని ఈ నెల 10న కొత్తగూడలో నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. వర్ధంతి కార్యక్రమానికి ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాలు, దొర, పటేళ్ళు, ప్రజా ప్రతి నిధులు, విద్యార్థి, మహిళా, యువజన సంఘాలు, పేసా కమిటీ సభ్యులు పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కుంజ నర్సింగరావు, పూనేం సందీ, పూనెం ప్రదీప్, రామస్వామి పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఎస్ఐ హరిశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపారు. అనంతరం వాహనదారులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. టూ వీలర్‌తో ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడే హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటామని, ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ ధరించకపోతే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.

## అర్హత ఉన్న కార్మికులకు పదోన్నతులు ఇవ్వాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 సిహెచ్‌పిలో అర్హత ఉన్న కార్మికులకు పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు ఏఐటియుసి సిహెచ్‌పి బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివ రావు, పిట్ సెక్రటరీ సెగ్గం శంకర్‌ల ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గత 4 సంవత్సరాలుగా యాక్టింగ్ ప్రతిపాదికన ప్రమోషన్‌లు అన్ని డిజిగ్నేషన్‌లకు ఇవ్వాల్సి ఉన్న కొన్ని డిజిగ్నేషన్‌లు యాజమాన్యం ఇవ్వడం లేదని తెలిపారు. వీటిని కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అర్హత ఉన్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని, లేని పక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లి రమేష్, నాయకులు రాజశేఖర్, రాజ్ కుమార్, బుర్ర రమేష్, గాజుల శ్రీనివాస్, తోట తిరుపతి, నరసింహారెడ్డి, రాయలింగు, ఆంజనేయులు, లాగల రమేష్ తదితరులున్నారు.

## నాణ్యత లోపంతో రోడ్ల నిర్మాణం

ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్క్రపురి సూర్య



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ఏరియాల్లో రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టడంలో స్థానిక కాంట్రాక్టర్లను కాదని హైదరాబాద్‌కు చెందిన సుధాకర్ ఇన్ఫ్రా కంపెనీ రోడ్డు నిర్మాణ బాధ్యతలు కేటాయించడం జరిగిందని, సదరు కంపెనీ రోడ్లు నిర్మించిన రెండు నెలల్లోనే నాణ్యత లోపం వల్ల రోడ్లపై పూర్తిగా కంకర తేలిపోయి కనబడుతుందని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్క్రపూర్ సూర్య ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి సుమారు 2 కోట్ల రూపాయల పనులు ఈ కంపెనీకి కేటాయిస్తే దురాశకు పోయి నాణ్యత లోపంతో నిర్మించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు చెక్ చేయడంతోపాటు ప్రత్యక్షంగా ఈ రోడ్లను సందర్శించి, సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు వెంటనే బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని వారు కోరారు. ఇంతటి నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా రోడ్ల నిర్మించిన సదర్ కాంట్రాక్టర్‌పై చీటింగ్ కేసు నమోదు చేయడంతోపాటు వారిని బ్లాక్లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల రెండవ వారంలో నుండి నిజామాబాద్ లో నిర్వహించే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి విద్యార్థులు కే సౌమ్య ,పి కాశివిశ్వనాథ్ లు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ తెలిపారు. గత నెల21 తేదీన జగిత్యాల లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలో ఏ సౌమ్య 40 కిలోల విభాగంలో పి కాశీ విశ్వనాథ్45విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ వీరు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కటి ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు కరాటే కు సంబంధించిన ఈ క్రీడల్లో ముఖ్యంగా విద్యార్థినిలు ఎక్కువగా పాల్గొనడం వల్ల ఆత్మరక్షణ తోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించుకునే



అవకాశాలు ఎక్కువగా ఉన్నావని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను. తైక్వాండో జిల్లా సెక్రెటరీ సంతోష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.




ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు,నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో డి పి ఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్






ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 జడ్పిటిసి,30 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల కోసం 14 రిటర్నింగ్ అధికారులను, జడ్పిటిసి ఎన్నికల కోసం 05 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్లు స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహ సీల్దార్‌లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5 జడ్పిటిసి, 30 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో ఏటూరు నాగారం, కన్నాయి గూడెం, వెంకటాపురం, వాజేడు, మంగపేట, మండలాలకు జరుగ నున్నట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ , రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



# వెంకటేశ్వర ఆలయం నిర్మించాలని వినతి పత్రం అందజేసిన శివారెడ్డి చల్లా

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం చేయాలనిటీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ హిమాయత్ నగర్ టిటిడి చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ ను నుకలిసి చొప్పదండి పట్టణానికి చెందిన జనసేనపార్టీ జిల్లా నాయకులు చల్ల శివారెడ్డి వినతి పత్రం అందజేశారు., చొప్పదండి పట్టణంలో గల టిటిడి కళ్యాణ మండపం లో కాంటాక్ట్ మార్చి స్థానికులకు ఆ కాంట్రాక్ట్ అందజేయాలని కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మాణం జరపాలని చైర్మన్ నేమురి శంకర్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జనసేన పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి కోరి వినతి పత్రం అందజేశారు దానికి సానుకూలంగా శంకర్ గౌడ్ పూర్తి వివరాలు సేకరించి సానుకూల నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు

# మల్యాల సిఐ నీలం రవికి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలం రవి బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు, వినాయక చవితి ఉత్సవాలతో పాటు నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు, సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా ప్రశంస పత్రం అందజేసి అభినందించారు,

# తల్లిదండ్రులు పిల్లలకు విలువలు నేర్పించాలి

మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్



**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** తల్లిదండ్రులు తమ పిల్లలకు విలువలు నేర్పించాలని మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ అన్నారు. బుధవారం కట్టంగూర్ లోని సాందీపని స్కూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కుటుంబ శ్రేయస్సు, బంధాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మద్యం మత్తులో తల్లిదండ్రులు, బిడ్డలు, కుటుంబాల మధ్య ఉన్న సంబంధాలు మరిచిపోవడంతో పాటు విచక్షణ కోల్పోయి దాడులు చేసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోయి, ఆస్తి తగాదాలు ప్రాణాలు తీసుకునే వరకు వెళ్తున్నాయన్నారు. పిల్లలు చెడు సహవాసాలు, వ్యసనాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకునే స్వభావం తల్లిదండ్రుల్లో ఎవరికి ఉన్నా దానిని వీలైనంత త్వరగా తగ్గించుకునేందుకు ప్రయ త్నించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో తరుచూ మాట్లాడడంతో పాటు ప్రేమాను రాగాలు, కుటుంబ విలువలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకన్న, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్, సభ్యులు ఆకవరపు బహ్మాచారి, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, రేణుక, పద్మ, శ్రీలేఖ, పావని, మంగ, అక్షాంక్ష, శ్రీలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే సహించేది లేదు

**-బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్**

చందుర్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని పునర్నిర్మాణంలో భాగంగా మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. చందుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన కోరారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు నిలిపి వేస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా.... రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన ఆందోళన చేస్తామన్నారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా చూడాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు హనుమయ్య చారి, పొంచెట్టి రాకేష్, రాజశేఖర్, తిరుమల్ రెడ్డి, కొక్కుల నరేష్, గోస్కుల కమలాకర్, భూక్య తిరుపతి నాయక్, కుసుంబ లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీయవద్దు

**బిజెపి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు మాట్లాడుతూ..వేములవాడ రాజన్న ఆలయంలో దర్శనాలను బంద్ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయవద్దని అన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని పునర్నిర్మాణంలో భాగంగా మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు అన్నారు. ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని అన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన అన్నారు. సుమారు వందల కోట్లతో కాశి ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు నిలిపి వేస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా ఆలయంలో ఉన్న దర్గాని తొలగించాలని రుద్రంగి బిజెపి మండల అధ్యక్షుడు పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలయంలో దర్శనాలను నిలిపివేసిన దర్గాను తొలగించకపోయిన హిందువులందరం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా.. రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని కోరారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా చూడాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, మండల బిజెపి మాజీ అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు

**- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త:



రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. భీమన్న గుడిలో ఏర్పాట్లను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి విషయాలను ప్రజలకు తెలపకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శిల్పకళా రూపాలను రాయితో చెక్కిన దేవుని బొమ్మలకు కలర్లు వేయొద్దని చెప్పారు. సమ్మక్క-సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో రాజన్న ఆలయాన్ని మూసివేస్తే లక్షలాది మంది భక్తులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఇప్పటికైనా అభివృద్ధి ఏ విధంగా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, వివేక్, కట్కం శ్రీనివాస్, రేగుల రాజ్‌కుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ ఉన్నారు.

## విజయవంతంగా... 24గంటల్లో... 20 ఆపరేషన్లు

**- వైద్యులు, సిబ్బందిని అభినందించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త:



24గంటల వ్యవధిలో వరుసగా 20శస్త్ర చికిత్సలను విజయవంతం పూర్తి చేశారు వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయయ ఆసుపత్రి వైద్యులు. దీంతో వైద్య బృందాన్ని, సిబ్బందిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు ఆధునిక పరికరాలు, సిబ్బంది, వసతులతో బలోపేతం అవుతున్నాయని తెలిపారు. ఆధునిక వైద్య సేవలతోపాటు శుభ్రత, రోగి సేవ ధోరణిలో కూడా ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలన్నారు. వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి కావడం పట్ల వైద్యులను సహాయక సిబ్బంది అందరికీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడ వార్త

## పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

చందుర్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త గంప ఆంజనేయులు సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రేయోభిలాషి సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. శ్రేయోభిలాషి సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆదేశానుసారం ఆ సంస్థ కోశాధికారి గంప ఆంజనేయులు విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ నెట్, షటిల్ సామాగ్రి తో పాటు షటిల్ సామాగ్రిఇతర క్రీడ సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు క్రీడా కిట్లను అందజేసిన శ్రేయోభిలాషి సేవా ట్రస్టు చైర్మన్, కోశాధికారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, మహేష్, రామచంద్రం, శైలజ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి, గ్రామ నాయకులు లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్, డాక్టర్ సత్యనారాయణ, అంబాల దాసు, గంప కైలాసం, గంప శ్రీనివాస్, గంప నరేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, సందీప్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ వసతి గృహాల వద్ద కొండ చిలువ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న ఆలయ వసతి గృహాల వద్ద బుధవారం భారీ కొండ చిలువ కనపడింది. కొండ చిలువను చూసిన స్థానికులు, భక్తులు, ఆలయ అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్నేక్ క్యాచర్‌ను పిలిపించారు. కొద్ది సేపు శ్రమించిన స్నేక్ క్యాచర్ ఎట్టకేలకు కొండ చిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలి పెట్టారు. కొండ చిలువ కనపడటంతో పార్వతీ పురం వసతి గదుల వద్ద భక్తులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల కాలంలో కొండ చిలువ కనిపించడం ఇది రెండోసారి కావడంతో ఎప్పుడు ఎక్కడి నుంచి వస్తుందో అనే భయం పట్టణంలో నెలకొంది.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల జడ్పీటీసీ అభ్యర్థిగా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే మారుమూల ప్రాంతమైన మన కోనరావుపేట మండలాన్ని జిల్లాలో నెంబర్ 1గా నిలబెడుతనని జెఎం ప్రాపర్టీస్ సీఈఓ కోనరావుపేట మండలం నిజామాబాద్ నివాసి సింగం ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతు నేను గత 21 సంవత్సరాలుగా దుబాయ్‌లో ఇంజనీర్‌గా, 4 సంవత్సరాలుగా జెఎం ప్రాపర్టీస్ సీఈఓ గా పని చేస్తూ ఆర్థికంగా స్థిరపడి పుట్టిన గ్రామానికి మండలానికి నా వంతుగా అభివృద్ధి చేయాలని, గతంలో అనేక సేవ కార్యక్రమాలు చేసానని మీరు ఒక్క అవకాశం ఇస్తే మన మండల యువతకు సొంత ఖర్చులతో ఉపాధి, మన మండల ప్రజలకు మేలు చేస్తానని అన్నారు

## ముదిరాజ్ సంఘ భవనానికి రూ. 20 లక్షలు నిధులు

### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ముదిరాజు సంఘం నాయకులు బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ముదిరాజు సంఘ భవన నిర్మాణానికి గతంలో 15 లక్షలు, ప్రస్తుతం మరో 20 లక్షలు మంజూరు చేయించడంతో మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతోనే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోలు శివ, సీనియర్ నాయకులు సబ్బాని సమ్మయ్య, గూండా రాజు, తీగల సమ్మయ్య, అట్టెం రాజు, సుంకరి జగదీష్, బయ్య లింగయ్య, కొంతం శ్రీనివాస్, నరెడ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

మంథని ప్రభాతవార్త:



మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మంథని పూసల సంఘం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య, రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి, ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి, మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో దెబ్బతిన్న పంటలకు క్రాఫ్ హాలిడే కోసం ప్రతిపాదనలు

మంథని ప్రభాతవార్త:



ఇటీవల గోదావరి వరదల మూలంగా మంథని మండలంలో దెబ్బతిన్న పంట పొలాల సర్వే చేయడం జరుగుతుందని దెబ్బతిన్న పంట పొలాలకు ప్రభుత్వ పక్షాన క్రాఫ్ హాలిడే ప్రకటించేన విధంగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని వ్యవసాయ శాఖ ఏడిఏ అంజని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతమైన ఉప్పట్ల పోతారం, విలోచవరం, మంథని, ఖానాపూర్, ఖాన్సాయిపేట, సిరిపురం తదితర గ్రామాల్లో వేసిన పత్తి పంట తో పాటు వరి పంట దెబ్బతిన్న వాటిని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఎక్కువ శాతం పత్తి పంట దెబ్బతి న్నాయని మండలంలో 100 ఎకరాల పైచిలుకు పత్తి పంట దెబ్బతిన్నట్టు తమకు సర్వే ద్వారా తేలిందని అన్నారు. రైతులకు అండగా ఉండే విధంగా వ్యవసాయ శాఖ తనవంతు కృషి చేస్తుందన్నారు.

## రంగాపురంలో పోషణ మాసోత్సవాలు

కేసముద్రం,అక్టోబర్ 8, ప్రభాతవార్త

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఆర్ విజయ మాట్లాడుతూ పిల్లలు, బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు, సూచనలు అందజేయాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లు, ఆకు కూరలు,పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్ష్మి, ఎం.క్రాంతి, పి.పద్మజ, హెల్పర్లు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్‌లోని సమస్యలను పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం రైల్వే స్టేషన్లోని సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ కమిటీ మెంబర్ అనుమాన శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. రామగుండం రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలపై బుధవారం సందర్శనకు వచ్చిన ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇట్టి పాండి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిపోలికి సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ కమిటీ మెంబర్ అనుమాన శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. నెంబర్ 2, 3వ ప్లాట్ ఫారంపై టాయిలెట్స్ నిర్మించాలని, తదితర సమస్యలను ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట లక్ష్మణ్, మంచర్ల వినోద్, పాల సురేష్, దండుగుల రమేష్, రహీం, వెంకటేష్ తదితరులున్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా రవికుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షునిగా రవికుమార్ కాపులపల్లి గ్రామానికి చెందిన సింగారపు రవి కుమార్ యాదవ్ నియమితులయ్యారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిసి హక్కులకోసం, విద్యాఉపాధి, చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో బిసిలకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శిగా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కందుల అశోక్ పటేల్‌ను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## 11న ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 11న 69వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల చదరంగ పోటీలు ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే చదరంగ క్రీడాకారులు తమ అర్హత ఫారంతోపాటు తమ సొంత చదరంగ బోర్డుతో ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు.

## నేడు అవగాహన ర్యాలీలు నిర్వహించాలి

డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నేడు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణ, జాతీయ అంధత్వం, దృష్టి లోపం నియంత్రణపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వర్చువల్‌గా బుధవారం సమావేశం నిర్వహించారు. పెద్దపల్లిలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు నిర్వహించాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఎన్‌సిడి జిల్లా కో ఆర్డినేటర్ టి.రాజేశం తదితరులున్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల పోశాలు అనారోగ్యంతో బుధవారం మరణించాడు. ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య తదితరులున్నారు.

## మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



దళితుడైన తోటి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంలో అంతర్యం ఏమిటని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యులకు ఒక న్యాయం, మంత్రికో న్యాయమా అని నిలదీశారు. ఓవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరుగుతుంటే తెలంగాణలో రాష్ట్ర మంత్రిగా ఉన్న దళిత నేత అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై తోటి మంత్రి మాట్లాడారని, మంత్రి పరిస్థితే ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ఊహించుకోలేమని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించడం లేదో ఈ ప్రాంత దళిత సోదరులు అర్థం చేసుకోవాలని అన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## మహిళలు సాంకేతిక ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త:

మహిళలు సాంకేతిక ఆవిష్కరణలపై దృష్టి సారించాలి డ్రీమ్ స్టార్ట్ రైజ్ బృందం వారు మంథని మండలం పుట్టపాక గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు సాంకేతిక ఆవిష్కరణ, సమస్య గుర్తింపు, పరిష్కారాల రూపకల్పన పై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతంలోని మహిళలు, యువత సృజనాత్మక ఆలోచనల ద్వారా స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు, గ్రామ అభివృద్ధి సాధించవచ్చని వారి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ అభిప్రాయాలను డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ బృందం వారిచే పంచుకున్నారు. తమ గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ స్టార్ట్ రైజ్ బృందం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నిధులు లేక నీరుగారుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ?

-పాఠశాలకు రావొద్దని యాజమాన్యాల హుకుం
-ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
-మంత్రి ,కలెక్టర్ హామీతో పాఠశాల యాజమాన్యాలు అంగీకారం

ఎండపల్లి ప్రభాత వార్త:






ప్రభుత్వం పైసలిస్తలేదని మీ పిల్లల్ని స్కూలుకు పంపకండి అని బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం (బిఏఎస్) కు ఎంపికైన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు బహిరంగంగానే సూచనలు చేస్తున్నాయి, ప్రభుత్వం నుంచి పెండింగ్ బకాయిలలు రావడం లేదని పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేదాకా పాఠాలు చెప్పబోమని బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ అమలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు సర్కారు నిరక్ష ్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందని ద్రాక్ష గానే మిగిలిపోతుందేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

### బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బి ఏ ఎస్ )పథకం ఇలా

ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేట్ కార్పొరేట్ విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం అమలవుతున్నది ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి విద్యార్థులను ఎంపిక చేస్తారు ఎంపికైన విద్యార్థులను తమ జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తారు, ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులకు ఒకటవ తరగతి 5వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు, అలాగే గిరిజన విద్యార్థులకు కూడా ప్రవేశాలు కల్పిస్తున్నారు ఎంపికైన ప్రాథమిక తరగతి విద్యార్థికి ఏడాదికి 28 వేల రూపాయలు ,ప్రాథమికోన్నత తరగతుల విద్యార్థులకు హాస్టల్ వసతితో కలిపి 42 వేల రూపాయలు చెల్లిస్తారు, ప్రాథమిక విద్యను చదివే విద్యార్థి వసతి గృహంలో ఉండడానికి ఇష్టపడకపోతే అతనికి ఫీజుగా 28,000 ఇస్తారు, అలాగే గిరిజన సంక్షేమ శాఖ విభాగంలో కూడా ఇదే పద్ధతిని కూడా అవలంబిస్తున్నారు ఒకసారి ప్రవేశం పొందితే 10వ తరగతి వరకు ప్రభుత్వం ఫీజు చెల్లించడంతోపాటు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ ,అన్ని సదుపాయాలు ఉచితంగా అందిస్తోంది ,అడ్మిషన్ పొందిన పాఠశాలలోని ఫీజులను ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా ఫీజులు చెల్లిస్తారు.

### పాఠశాల యాజమాన్యం వివరణ

బిఏఎస్ కింద ఎంపికైన ప్రైవేట్ స్కూళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 22 నెలలుగా ఈ స్కీముకు పెండింగ్ నిధులు బకాయి ఉన్నాయని దీంతో పాఠశాల నిర్వహణకు యాజమాన్యాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అడ్మిషన్లు స్వీకరించేందుకు నిరాకరించినా నిధులను విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో యాజమాన్యాలు తమ నిర్ణయాన్ని విరమించుకున్నాయి అయినప్పటికీ సర్కార్ మాత్రం ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయలేదని పాఠశాల యాజమాన్యాలు బిఏఎస్ స్కీం కింద ఎంపికైన విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వం పైసలిస్తలేదు మీ పిల్లల్ని స్కూల్ కి పంపకండి అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఖంగు తిన్నారు.మంత్రి, కలెక్టర్ జోక్యం తో...విద్యార్థుల తల్లి దండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం తో మంత్రి అడ్లూరి చొరవ తీసుకొని ఈ నెల చివరి వారం లో నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో పాఠశాల యాజమాన్యాలు అంగీకరించాయి.

### మంత్రి, కలెక్టర్ జోక్యంతో

విద్యార్థుల తల్లి దండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం తో మంత్రి అడ్లూరి చొరవ తీసుకొని ఈ నెల చివరి వారం లో నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో పాఠశాల యాజమాన్యాలు అంగీకరించాయి.

ధర్మపురి వార్త



## అంగన్వాడి పాఠశాలలో పోషణ మాసోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట అంగన్వాడి పాఠశాల 2 లో ఉపాధ్యాయురాలు భూసారపు భూలక్ష్మి , పోడేటి సువర్ణ, కొప్పుల పుష్పలత దావుల గంగ జమున ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవానికి సూపర్వైజర్ ఆండాళ్, హాజరై పోషణ మహోత్సవ కార్యక్రమం గురించి వివరిస్తూ,మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది.ఈ పోషణ మాసోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పల్లె దవాఖాన వైద్యాధికారిణి రక్షిత, ఏఎన్‌ఎం సునీత, ఆశాలు సిహెచ్ సుజాత బి సుజాత ఆర్ స్వప్న జి లక్ష్మి గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకుల వితరణ

ఎండపల్లి ప్రభాతవార్త:

పేద కుటుంబానికి బిజెపి యువ నాయకులు అండగా ఉండి నిత్యవసర



సరుకులు అలాగే నెలకి సరిపడా బియ్యం వితరణ చేసి ఆదర్శంగా నిలిచారు, మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన వడకాపురం శ్రీనివాస్ అనారోగ్యంతో సంవత్సరం క్రితం మృతి చెందడంతో, రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో వారికి తల్లి జన్నవ్వ భార్య శ్యామల ఇద్దరు కుమార్తెలు వైశాలి అనన్య కుమారుడు రిషి వర్ధన్, కుటుంబ సభ్యులుగా కలిగి ఉన్నారు,కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకున్న స్థానికులు బిజెపి యువ నాయకులు కొదురుపాక అశోక్ మాజీ ఉపసర్పంచ్ అరిగెల స్వామి, ఇట్టి విషయాన్ని బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో అతను తన మిత్రుడు మహమ్మద్ బాబర్ ద్వారా జన్మదిన సందర్భంగా పేద కుటుంబానికి నెలకి సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు అందించి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు అలాగే రాబోయే రోజుల్లో పిల్లల చదువుల కోసం సహాయం అందిస్తామని ఆ కుటుంబానికి భరోసా నిచ్చారు,

## రోడ్లపై గుంతలు

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ధర్మపురి,ప్రభాతవార్త:






ధర్మపురి మండలం, దమన్నపేట గ్రామంలో ప్రధాన రోడ్డుపై పలుచోట్ల గుంతలు ఏర్పడడంతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొంత కాలం క్రితం గ్రామపంచాయతీ ముందు రోడ్డు చెడిపోయి గుంతలు ఏర్పడడంతో వర్షం నీరు నిలుస్తుంది. ఆటోలలో వెళ్లే ప్రయాణికులతో పాటు.ద్విచక్ర వాహనదారులు గుంతలతో ఇబ్బందులు పడుతున్నారు. ధర్మపురి నుండి రాజారం,జైన,దొంతపూర్, ఆరెపల్లి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తమ వాహనాలపై దమ్మన్నపేట గ్రామం మీదుగా వెళ్తూ, వస్తుంటారు.కాగా గుంతలతో ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి ఉండడంతో తాత్కాలికంగా నైనా మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలకు ఎంపిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :




ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలకు గొల్లపెల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జగిత్యాల లో బుధవారం జరిగిన అండర్ 17 ఎస్జీఎఫ్ సెలక్షన్ కం టోర్నమెంట్లో జరిగిన కబడ్డీ పోటీలలో గొల్లపల్లి మండల కబడ్డీ టీం విన్నర్ గ నిలిచింది. ఈనెల 15వ తేదీన రాజన్న సిరిసిల్లలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ చెరుకు రాజన్న వ్యాయామ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు

## గోల్డ్ మెడల్ సాధించిన అబ్బాపూర్ విద్యార్థిని

గొల్లపల్లి, ప్రభాతవార్త :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎంఏ తెలుగు చదువుతున్న భారతీయ అలంకార శాస్త్రం సాహిత్య విమర్శలలో మొదటి స్థానం పొందిన వారికి ఇచ్చే శ్రీ దార్ల అబ్బాయి మెమోరియల్ గోల్డ్ మెడల్ ఈ ఏడాది మండలంలోని అబ్బపూర్ గ్రామానికి చెందిన మిల్కురి రమ్యకు లభించింది. అలాగే ఆచార్య జీవి సుబ్రహ్మణ్యం మెమోరియల్ గోల్డ్ మెడల్ లభించటం విశేషం ఇట్టి గోల్డ్ మెడల్ భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ కృష్ణ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జేవి రావు చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామానికి చెందిన రమ్య గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలిపారు



# ప్రభుత్వ నయవంచక పాలనతో రాష్ట్రం వెనక్కి

- కాంగ్రేస్ బాకీ కార్డుల పంపిణీ
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోకుండా, మోసం, నయ వంచక పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి నెడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం కాంగ్రేస్ బాకీ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం హామీల బాకీలను ప్రజల ముందుకు తేవడం కోసం రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని,ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ ఒక అబద్ధమైందని పేర్కొన్నారు.ప్రజలకు కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలలో ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందని,రైతులు, మహిళలు,యువత,వృద్ధులు,ప్రతి వర్గానికి బాకీ పడ్డ కాంగ్రెస్ పాలన ఇప్పుడు బయటపడుతోందన్నారు.ఇకనుంచి ప్రజలే ఈ బాకీ కార్డులు పట్టుకుని వారి తీరును ప్రశ్నించాలని,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో,ప్రతి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచి, ప్రజలకు కాంగ్రెస్ హామీల మోసాన్ని తెలియజేయాలన్నారు.కాంగ్రెస్ నాయకులు మీ ఇంటికి ఓట్లు అడుగుతూ వచ్చినప్పుడు ఈ బాకీ కార్డులు చూపించి నిలదీయాలని ఎమ్మెల్యే కోరారు.అభివృద్ధి అంటే మోసం కాదు,ప్రజల నమ్మకం అంటే హామీల అమలు చేయడం అని తెలిపారు.కేసీఆర్ మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన నిలుస్తుందని,మోసపూరిత కాంగ్రెస్ పాలనకు ఇక తావు ఇవ్వకూడదని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు జుంగుల మారుతి గౌడ్,మారు మురళీదర్ రెడ్డి,బండ రాజేందర్,పీసు తిరుపతి రెడ్డి,పుల్ల జగన్ గౌడ్,ఏపూరి శ్రీనివాస్ గౌడ్,రాజగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ మాకొద్దు

-దేవంపల్లి గురుకులం ఎదుట ఆందోళన

- తల్లిదండ్రుల రాస్తారోకో,బైఠాయింపు

మానకొండూర్: ప్రభాతవార్త :





విద్యార్థుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించే ఆ ప్రిన్సిపల్ మాకొద్దు అంటూ, పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టి రోడ్ ఎక్కి, ప్రిన్సిపాల్ డౌన్..డౌన్..సిఎం డౌన్..డౌన్.. అంటూ తల్లిదండ్రులు ఆందోళన చేపట్టిన ఘటన మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. గురుకుల విద్యార్థుల తల్లదండ్రులు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ వైఖరిపై నిరసన తెలుపుతూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ వైఖరి,పేరెంట్స్ కమిటీ చైర్మన్ వైఖరిపై ఆందోళనకు దిగారు.రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు.అంతకు ముందు గురుకులంలో ప్రిన్సిపాల్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ ను సౌకర్యాలపై తల్లిదండ్రులు నిలదీశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ..గురుకుల విద్యాలయంలో విద్యార్థుల మరుగుదొడ్లు శుద్ధిచేయకపోవడంతో దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.విద్యార్థులకు కలుషిత తాగునీరు సరఫరా చేస్తుండటంతో అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ గదుల్లో కిటికీలకు డోర్లు ఊడిపోయాయని,స్నానాలకు నీరులేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు.ప్రిన్సిపాల్ విద్యార్థుల సమస్యలు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.హాస్టల్ మరమ్మత్తులు,సౌకర్యాల కోసం ఇటీవల రూ.20 లక్షల నిధులు మంజూరు కాగా ప్రిన్సిపాల్ ఆ నిధులను బినామీ కాంట్రాక్టర్ తో స్వాహా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తల్లిదండ్రులు ఆరోపించారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సుమారు గంట పాటు రాస్తారోకో నిర్వహించారు.ప్రిన్సిపాల్ రాస్తారోకో విరమించాలని తల్లిదండ్రులను కోరినా ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రిన్సిపల్ మాకొద్దు ని, ఇదే ప్రిన్సిపాల్ ను గురుకులంలో కొనసాగిస్తే మా పిల్లలను ఇంటికి తీసుకు వెళ్తామని ఆయన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ను తొలగించేంతవరకు వరకు ఆందోళనలు చేస్తూనే ఉంటామని తల్లిదండ్రులు ఆరోపించారు. రాస్తారోకోలో చైర్మన్ బాబు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్పీ నుండి ప్రశంసా పత్రం అందుకున్న మెట్‌పల్లి ఎస్.ఐ

మెట్ పల్లి,ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినందుకు గాను మెటుపల్లి ఎస్.ఐ పబ్బ కిరణ్ కుమార్ కు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రశంసా పత్రం అందజేశారు.ఈసందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన సమావేశంలో భాగంగా మెటుపల్లి పరిధిలో దుర్గా నవరాత్రులలో, బతుకమ్మ ఉత్సవాల్లో,దసరా పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రశాంత వాతావరణం లో పండగలు జరిగేలా విధి నిర్వహన చేసినందుకు ప్రశంసా పత్రం ఎస్పీ చేతుల మీదుగా అందచేశారు.ఈసందర్భంగా మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ కు పలువురు రాజకీయ పార్టీల నాయకులు,ప్రముఖులు అభినందించారు.




# క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్

డిఈఓ మాధవి

ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, చదువులతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని డిఈఓ మాధవి అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 69వ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా డిఈఓ మాధవి పాల్గొని పచ్చ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలతోనే విద్యార్థులకు పూర్తి పరిపక్వత లభిస్తుందని, ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపోటములను సహజంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, మాజీ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ పరశురాం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భూ సమస్యలపై ఎలాంటి దరఖాస్తులు వచ్చిన త్వరగా పరిష్కరించాలని , లేదా పరిష్కరించక పోవడానికి కారణాలు తెలిపి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన సమావేశంలో గత భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తహసీల్దారులని ఆదేశించారు. ఆర్ ఎస్సార్ తేడా ఉన్న సర్వే నెంబర్ ల మీద క్షేత్ర స్థాయిలో మరియు రికార్డు పరంగా విచారణ చేసి సరి చేయాలనీ , సాధబైనమా కేసులను పరిష్కరించాలని, అసైన్మెంట్ కేసుల్లో ఎంక్వైరీ పూర్తి చేయాలని , కోర్టు కేసుల్లో ఉన్న భూముల విషయం లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.భూసేకరణ విషయంలో తొందరగా అవార్డు చేయాలని , ఫారెస్ట్ మరియు రెవెన్యూ వివాదాలు జాయింట్ సర్వే చేసి పరిష్కారం చేయాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ , అసైన్డ్ , ఇరిగేషన్, భూదాన్, వక్ఫ్, ఎండోమెంట్ , శిఖం భూములకు జీ ఐ ఎస్ బేస్డ్ సర్వే మ్యాప్ తయారు చేసి సంబంధిత సైట్ లో అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి, జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారులు జిల్లా జిల్లా తహసీల్దార్లు పాల్గొన్నారు.